దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 251 | శనివారం 19. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. శుక్రవారం సాయంత్రం స్పీకర్.. అసెంబ్లీని నిరవధిక వాయిదా వేశారు. మొత్తం 8 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించగా.. 51 గంటల 52 నిమిషాలపాటు సభ సజావుగా సాగింది. ఈ సమావేశాల్లో 4 బిల్లులకు, మూడు ప్రభుత్వ తీర్మానాలకు సభ ఆమోదం తెలిపింది.

సెప్టెంబర్ 7వ తేదీన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవ్వగా.. తొలిరోజే.. అసెంబ్లీ గేటు వద్ద తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ నేతలంతా నల్లచొక్కాలు, చీరలతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నించడం ఆందోళనకు దారితీసింది. షర్టులపై ఎలాంటి రాతలు ఉండకూడదంటూ పోలీసులు అడ్డుకోవడం, బీఆర్ఎస్ మహిళా నేతలపై దాడిచేసిన ఘటనలు ఉద్రిక్తతకు దారితీశాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తాతా మధు చేసిన వ్యాఖ్యలు మరో వివాదానికి కారణమయ్యాయి.

## ఉప ఎన్నిక వచ్చినా సిద్ధమే!



- హైకోర్టు తీర్పును స్వాగతించిన దానం
- ఎన్నికల పోరు కొత్తేమీ కాదని వ్యాఖ్య
- మళ్లీ పోటీ చేస్తానని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి

2




# దానం నాగేందర్‌పై అనర్హత వేటు



- ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవి కోల్పోయిన దానం
- స్పీకర్ ట్రైబ్యునల్ ఉత్తర్వులు కొట్టివేత
- 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తింపు
- ఖైరతాబాద్ స్థానం ఖాళీగా ప్రకటించిన హైకోర్టు
- తీర్పుపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరణ

**తొలి సమయం హైదరాబాద్** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం.. ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనను అనర్హుడిగా ప్రకటించింది. దానం అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2 లో

## ఎర్రవల్లి పరిధిలో 388 ఎకరాల్లో సర్వే ముమ్మరం

- నాలుగు బృందాలుగా రంగంలోకి సర్వేయర్లు
- 325 సర్వే నంబర్ లో హద్దుల పరిశీలన
- ఎర్రవల్లి 325 సర్వే నంబర్ భూములపై ఉత్కంఠ

2



# కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలి

## ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సీఎం విజ్ఞప్తి

- కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శివరాజ్ సింగ్ చౌహాన్
- వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రి దృష్టికి..
- వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది
- తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని వెల్లడి
- పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలి
- 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నాం
- రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలి
- రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలి
- దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నాం
- అలాగే సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను అందించి ప్రోత్సహిస్తున్నం.



# రేవంత్.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి

### మాజీ మంత్రి కేటీఆర్

**తొలి సమయం హైదరాబాద్**

బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మ్యానిఫెస్టో అమలుపై కాకుండా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆరోపించారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరైన అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. "కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఆయనకు ఆఫర్ ఇస్తున్నా.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతా. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో పథకాలు అమలు చేయండి. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే మాపై కేసులు పెట్టారు. హైదరాబాద్‌కు 70 కి.మీ దూరంలో అప్పట్లో ఎకరా రూ.5లక్షల చొప్పున కేసీఆర్ భూమి కొన్నారు. వెయ్యి ఎకరాలు ఆయన దోచుకున్నట్లు గతంలో అసత్య ప్రచారం చేశారు. ఇటీవల 67 ఎకరాలే ఉన్నట్లు అసెంబ్లీలో రేవంతే చెప్పారు. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి.. ఏం చేయలేరు" అని కేటీఆర్ అన్నారు.



# నిజాంను ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ భూదోపిడీ: రాంచందర్ రావు

**తొలి సమయం హైదరాబాద్**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిరంకుశ నిజాం పాలకుడిని ఆదర్శంగా తీసుకుంటూ ప్రజాధనాన్ని, భూములను యథేచ్ఛగా దోచుకుంటు న్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. నాడు మాజీ సీఎం కేసీఆర్ నిజాంను పొగిడితే, నేడు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి అదే నిజాంను కీర్తిం చడం అత్యంత సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా పేరొందిన నాటి నిజాం తరహాలోనే, తాము కూడా దేశంలోనే అపర కుభేరులుగా ఎదగాలనే ఏకైక దురాశతో కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆయన ఘాటుగా ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సాగిన అడ్డగోలు భూదోపిడీ తో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెరపైకి వచ్చిన వివాదాస్పద '22ఏ' భూ కుంభకోణాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా



పార్టీ ఎవరితో పొత్తులు లేకుండా ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారం చేపట్టిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సాగించిన భూకబ్జాలు, అవినీతి దందాలపై విచారణ జరిపించి దోషులను జైలుకు పంపి తీరుతామని హెచ్చరించారు.

## నేను స్వతంత్రుడిని

- ఏఐ మోడల్ దుందుడుకు!
- ఆరు అనూహ్య ఘటనలను బయటపెట్టిన ఓపెన్ఏఐ
- సూచనలను దాటేసేలా సొంత ఆదేశాలు రాసుకున్న పరిశోధనా మోడల్




.. వివరాలు 4లో

## దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

- 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, హత్య..
- రెండు రోజుల తర్వాత మృతదేహం గుర్తింపు
- నలుగురు నిందితుల్లో ముగ్గురు మైనర్లు



.. వివరాలు 4లో

## సృష్టి ఉన్నంతవరకూ ధర్మం ఉంటుంది

- సమస్త సంతోషానికీ ధర్మమే మూలం: మోహన్ భాగవత్
- యువత ధర్మంపై చర్చించడం సంతోషకరమని వ్యాఖ్య
- అహంకారం, అపోహలను వీడాలని సూచన

4



## 20వ వార్డు పత్తిపాక కాలనీలో ఘనంగా మహన్నదాన కార్యక్రమం...



**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 18**

జిల్లా కేంద్రంలోని 20వ వార్డు పత్తిపాకలో రామరాజు యాకన్న ఆధ్వర్యం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ.. మహన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పత్తిపాక విగ్రహ కమిటీ సభ్యులకు సహకరించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.. అదేవిధంగా టౌన్ సిఐ అంజలి అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.. ఈ సందర్భంగా ఆమెకు విగ్రహ కమిటీ సభ్యులు శాల్వాతో సత్కరించి సన్మానం చేశారు

## ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ని కలిసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.



**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 18**

శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో పలు సమస్యలపై తూడి మేఘ రెడ్డి ని మండల అధ్యక్షులు విష్ణు ముదిరాజు ఆధ్వర్యంలో కలిసి గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పనుల గురించి వివరించడం జరిగింది ఇటీ సమస్యలను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు విష్ణు ముదిరాజ్ ఎస్ రామచంద్రయ్య యాదవ్ టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, ఉప సర్పంచ్ కళ్యాణికారి కాజా, ల్యాబ్ సురేష్ పాల్గొనడం జరిగింది.

## హనుమకొండ కోర్టుకు హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్....




**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 18**

ఎన్నికల సమయంలో నమోదైన కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు ఈరోజు హనుమకొండలోని కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల సమయంలో నమోదైన కేసుకు సంబంధించి కోర్టులో జరుగుతున్న విచారణలో భాగంగానే ఎమ్మెల్యే హాజరైనట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హే సేవలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం.

**కుంజవారి గుంపులో పారిశుధ్య పనులు చేపట్టిన గ్రామపంచాయతీ.**




**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 18:**

సుదిమళ్ల,స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఎంపిక చేసిన ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుంజవారి గుంపులో, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు సూచించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా సుకనయ్య,కార్యదర్శి ఎం.డి. హజహర్, గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమం ద్వారా గ్రామంలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీరంగాపూర్‌లో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు

# అక్టోబర్ 6 మహాసభను విజయవంతం చేయండి

**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 18**

ప్రభుత్వ జూనియర్ కళాశాల శ్రీరంగాపూర్ (మండల కేంద్రం)వనపర్తి (జిల్లా). మహనీయులు కలలు కన్న రాజ్య స్థాపన దిశగా విద్యార్థులంతా పని చేయాలి. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయండి. మొలక్కలపల్లి పరశురాముడు మాదిగ మీసాల గణేష్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా కో-ఇంచార్జ్లు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో,మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో ముందువరుసలో ఉండాలని మొలకలపల్లి పరుశరాముడు మాదిగ అన్నారు. భారత దేశంలో ఆర్థిక,రాజకీయ,సామాజిక,లింగ సమానత్వం సాధించేందుకు విద్యార్థి లోకం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయులు కలలు కన్న సమానత్వ రాజ్య స్థాపన కోసం ప్రతి విద్యార్థి నడుం బిగించి ముందుకు సాగాలని కోరారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను




విజయవంతం చేయడంలో భాగంగా ప్రతి కళాశాల,గ్రామం,మండలం,జిల్లా,యూనివర్సిటీ స్థాయిలో ఎం ఎస్ ఎఫ్ కమిటీల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఈ క్రమం నేడు శ్రీరంగపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎం ఎస్ ఎఫ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల సమస్యలు,హక్కులు,సామాజిక న్యాయం కోసం కమిటీలు చురుకుగా పనిచేయాలని మీసాల గణేష్ మాదిగ కోరారు. విద్యార్థుల హక్కుల సాధనతో పాటు సామాజిక న్యాయం,సమానత్వం కోసం జరిగే ఈ ఉద్యమంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని,అక్టోబర్ 6న ఉస్మానియా




యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపనిచ్చారు. అనంతరం కళాశాల ఎం ఎస్ఎఫ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కేశపాగ వంశీ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు జీ.దివ్య మాదిగ, ఖ.చామంతి మాదిగప్రధాన కార్యదర్శి :- =.హేమంత్ మాదిగ,వా.వంశీ మాదిగకార్యదర్శులు ా.మనోహర్ మాదిగ,ఖ.పవన్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోపుట్టపాగ అజయ్ కుమార్ మాదిగ ఎం ఎస్ .ఎఫ్ వనపర్తి జిల్లా నాయకులు. మరియు కళాశాల మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందును కరువు మండలంగా ప్రకటించాలి

**ఎ .ఐ. కె .ఎం. ఎస్. ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 18:**

ఇల్లందు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఎ .ఐ. కె. ఎమ్. ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. బోయితండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎ .ఐ .కె .ఎం. ఎస్. మండల కార్యదర్శి మూడ్ మాలు, మండల అధ్యక్షుడు పూనెం కోటన్న మాట్లాడారు. వర్షాభావంతో




వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు. వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి మండలాలకు సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు ప్రారంభించి రోజుకు రూ. 700 కూలి చెల్లించాలని, ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, కౌలు రైతులకు రైతు బీమా, రైతు భరోసా నిధులు అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చిన్నస్వామి, ధర్మన్న, భాస్కర్, రాజు, తోడేటి నాగేశ్వరరావు, రాసుద్దీన్, జోగా కృష్ణ, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

**హనుంతులపహాడ్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 18:**

హనుంతులపహాడ్: గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుని సన్నిధిలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి, కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు పూజా సామగ్రితో హాజరై స్వామివారికి పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు, పూజా మంత్రోచ్చారణలతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కుంకుమ పూజలో పాల్గొన్న



మహిళలు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి కలగాలని గణనాథుడిని ప్రార్థించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, గ్రామంలోని మహిళలు, గణేష్ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.

# నేరడ ఘటన బాధ్యురాలు ఇంగ్లీష్ టీచర్‌పై అధికారులు చర్యలపై తాత్సారం చేయొద్దు

- **వాస్తవాలు వెలుగులోకి వచ్చే విధంగా సమగ్ర విచారణ జరపాలి..**
- **జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ శాఖలు..**

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 18:**

పవిత్రమైన పండుగ దినం అందులో గణపతి విగ్రహం తయారీ రోజున పిల్లలు ఎంతో ఉత్సాహంగా గణపతి మట్టి విగ్రహం తయారీలో విద్యార్థినీలు అత్యంత కోలాహలంగా ఉన్న సందర్భం.. ఆనందాలు పంచుకోవాల్సిన ఓ ఇంగ్లీష్ టీచర్ అందుకు విరుద్ధంగా విచక్షణను కోల్పోయింది. పిల్లలపై విరుసుకు పడి కొట్టింది.. వెంటనే ఆ పిల్లలు సామూహికంగా తల్లి దండ్రులకు కంప్లైంట్ చేశారు సమాచారం అందుకున్న అధికారులు మూడు రోజుల తర్వాత ఆ టీచర్ కు శోకజ్ నోటీసులు ఇచ్చినట్టు సమాచారం కొట్టడానికి కారణాలు ,వివరణ చెప్పాలి అని షోకాజ్ నోటీసు లో ఉన్నట్లు తెలుస్తోంది

కొరివి మండలం నేరెడ కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలపై టీచర్ దాడి కి సంబంధించి సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు



తీసుకోవాలని, జిల్లా విశ్వహిందూ పరిషత్, మరియు బజరంగ్ దళ్ యూనిట్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినీల ఆరోపణలు నిజమని తేలితే. సంబంధిత వ్యక్తులపై వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు , సమాచారాన్ని సేకరించే సమయంలో విద్యార్థినీలపై ఏ లాంటి ఒత్తిడి లేకుండా వారి భద్రత మరియు గౌరవాన్ని, కాపాడుతూ.. సున్నితమైన పద్ధతిలో వాంగ్మూలాన్ని సేకరించే విధంగా అధికారులు అన్ని విధాలా తగు జాగ్రత్తల తో కూడిన చర్యలు తీసుకోవాలని కోరారు , విచారణ పూర్తయ్యే వరకు విద్యార్థినిల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంగ్లీష్ టీచర్ ను విధుల నుంచి తాత్కాలికంగా తప్పించి అవసరమైన పరిపాలన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మేరుగు నరేష్,బజరంగ్ కన్వీనర్ గౌని నరేందర్, మాతృశక్తి సంయోజక్ నాయకురాలు సింగం మల్లీశ్వరి, మాతృ శక్తి సత్సంగ్ నాయకురాలు రేణుక బిజెపి మహిళా నాయకురాలు దారా ఇందు భారతి.. తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

### ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్..




**తొలి సమయం మహబూబాబాద్,/డోర్నకల్ సెప్టెంబర్.18.**
శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (**MPPS**), కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి, వారి సబ్జెక్టుల పరిజ్ఞానాన్ని, చదివే–రాసే నైపుణ్యాలను మరియు అభ్యాస సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా పరీక్షించి, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. రాజూఖ్రా ప్రోగ్రామ్ ద్వారా ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల పెంపు కార్యక్రమాన్ని పాటశాలలో అమలు చేయకపోవడంతో సంబందిత ఎం.ఈ.ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేల **Active Participationµµ** (చురుకైన భాగస్వామ్యం) పద్ధతుల ద్వారా బోధన అందించాలని కలెక్టర్ అధికారులను మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులను స్వయంగా భాగస్వాములను చేస్తూ భాషా నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తాగునీటి వసతి, మరియు మరుగుదొడ్ల నిర్వహణను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని, విద్యార్థుల ప్రగతి నివేదికలను తనిఖీ చేసి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.అనంతరం డోర్నకల్ కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించి వారి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధ్యా యులు పాఠ్యాంశాలను వివరంగా అర్థ మయ్యే పద్ధతిలో పాఠాలు భోదించాలని, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించే విధంగా ప్రతి అంశాన్ని వివరంగా వివరించాల న్నారు. వారి ఉన్నత చదు వుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని ప్రోత్సహించారు.ఈ తనిఖీ లో ఇంచార్జ్ డి.ఈ.ఓ ఎం.శ్రీరాములు, జి.ఈ.సి.ఓ గాయత్రి, ఎం.ఈ.ఓ అంగోత్ లక్ష్మా, కె.జి.బి.వి స్పెషల్ అధికారి షేక్ మున్ని, డోర్నకల్ ఎం.ఆర్.ఓ రాఘవ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ మాద లావణ్య, శ్రీనివాస్, మునిసిపాలిటీ మేనేజర్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో బాలులకు మరుగుదోడ్లు నిర్మంచాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భాను సింహాద్రి**
- **ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ కు వినతిపత్రం అందజేత**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 18:**
కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బాలురకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భాను సింహాద్రి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాలేజ్ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసముద్రంలో తరగతులు ప్రారంభమై రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదని అన్నారు దాంతోపాటు బాలికలకు సరైన మరుగుదొడ్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు .నూతన భవనం నిర్మాణం జరుగుతున్న అది ఇంకా పూర్తి కావడానికి రెండు సంవత్సరాలు పడుతుంది కాబట్టి విద్యార్థులకు కనీస సౌకర్యాలను ప్రస్తుతం ఉన్న భవనంలోనే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కమిటీ అధ్యక్షులు అఖిల్, నాయకులు ప్రవీణ్ ,యాకన్న, అఖిల, మానస, సోని తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు తండాలో కార్డెన్ అండ్ సెర్చ్ - 350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 18**



తొర్రూరు సర్కిల్ పరిధిలోని తూర్పు తండా గ్రామంలో శుక్రవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ ఆధ్వర్యంలో నర్సింహులపేట, దంతాలపల్లి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి అక్రమ సారా తయారీకి సిద్ధం చేసిన సుమారు 350 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే 8 లీటర్ల నాటుసారా (గుడుంబా) ను స్వాధీనం చేసుకున్నారు.అలాగే గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సుమారు 25 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు కలిగిన వాహనాలను యజమానులకు అప్పగించారు.అక్రమ సారా తయారీ, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ తెలిపారు. యువత గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అక్రమాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్సై రవికుమార్, నర్సింహులపేట ఎస్సై బానోతు వెంకన్న, సిబ్బంది సాయికృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పెద్దాసుపత్రి కానరాని డాక్టర్లు

**తొలి సమయం, సూర్యాపేట /తుంగతుర్తి, సెప్టెంబర్ 18:**
తుంగతుర్తిలో పేరుకే పెద్ద ఆసుపత్రి పేద ప్రజలకు అందని సేవలు మందులు .తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో కానరాని డాక్టర్లు. ప్రస్తుతం ఇంటెన్షిప్ కి వస్తున్న పీజీ డాక్టర్స్ తోనే ఓపి సేవలు నడిపిస్తున్నారు. అని బలమైన ఆరోపణలు వినపడుతున్నాయి,ఇటీవల కాలంలో తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రి అయిన సందర్భంగా అన్ని స్పెషాలిటీ డాక్టర్స్ రిక్రూట్ చేయడం జరిగింది. కానీ వారు కేవలం వారాంతరాల్లో వస్తూ అన్ని సంతకాలు చేసుకుంటూ చేతులు దులుపుకొని నెల రాగానే దర్జాగా జీతాలు తీసుకుంటున్నారని విమర్శలు వినపడుతున్నాయి మిగతా సమయం తమ యొక్క ప్రైవేట్ ఆస్పత్రిలో ను పనిచేస్తున్నారు అని దానివలన తుంగతుర్తి ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందడం లేదనీ ఆరోపిస్తున్నారు. ఇక్కడ పెద్ద సిస్టర్లదే హవాగా కొనసాగుతుంది. దీనివలన కిందిస్థాయి సిబ్బంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనంతటికీ కారణం తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ తమ యొక్క విధులకు రెగ్యులర్ గా హాజరు కాకపోవడం అని ,దాని వలన ఇక్కడ ఉన్న కొంతమంది సీనియర్ సిస్టర్స్ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. అంతేకాకుండా ఓపి



సేవకు వచ్చిన ప్రజల పట్ల మా దగ్గర ఇవే మందులు ఉన్నాయి తీసుకుంటే తీసుకోండి లేదంటే బయటకి వెళ్ళండిఅంటూ అసభ్యకరమైన పదజాలంతో వ్యవహరిస్తున్నారనీ ఆరోపణలు వస్తున్నాయి. దీనివలన తుంగతుర్తి ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అంతేకాకుండా కొత్తగా వచ్చిన నర్సింగ్ సూపర్డెంట్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ పట్ల చులకన భావంతో తనని కాళ్లు పట్టుకొని వీల్ చైర్ లో కూర్చోబెట్టి తన రూం తీసుకెళ్లి కూర్చోబెట్టవలసిందిగా ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బయోమెట్రిక్ విధానం ఉన్న ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు సరైన టైంలో రాకుండా ఉండడం వలన ఇక్కడ వచ్చిన పేషెంట్లకు వారి కన్నా ముందే వచ్చి వేచి చూడాల్సి వస్తుంది. అంతేకాకుండా వీరికి అందవలసిన మందులు లేవు అని చెప్పి అన్నిటిని తగలబెట్టేస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. ప్రజలుకు ఆదవలసిన మందులనీ ప్రజలకు చేరకుండా ఇష్టానుసారంగా తగలబెట్టిస్తు న్నారని ఆరోపణలు. పైన ఆరోపలన్నింటికీ కారణం ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ తనకున్న రాజకీయ అండదండలతో తమ కింది అధికారుల వద్ద నెలవారీగా వసుళ్ళ లాలూచీ కి పాల్పడుతూ విధులకు ఉమ్మ కొడుతు న్నారు వారిని కూడా అలాగే రాకుండా ప్రోత్సహిస్తూన్నారని, ఇక్కడి ప్రాంత ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు చాలాసార్లు ఫిర్యాదు చేసిన ఏం చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు, కనుక . స్టేట్ కమిషనర్ తక్షణమే దీనిపై విచారణ జరిపించి తుంగతుర్తి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఇక్కడి ప్రాంత ప్రజలు ప్రాధేయపడుతున్నారు.

# నూతనకల్ మండలంలో ఆన్‌లైన్ యాప్‌ల మాయాజాలం

- **యాప్ ఓపెన్ కాకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం**
- **సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అంటూ జాగ్రత్త పడుతున్న ప్రజలు**

**తొలి సమయం సూర్యపేట/నూతన కల్లు సెప్టెంబర్ 18**
ఆన్‌లైన్ యాప్‌లు, సోషల్ మీడియా గ్రూపులు, ఆకర్షణీయమైన పెట్టుబడి పథకాల పేరుతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు,సైబర్ నిపుణులు సూచిస్తున్నా..తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి డబ్బులు పెట్టించుకుని,ఆ తర్వాత బాధితులకు అందుబాటులో లేకుండా పోతున్న ఘటనలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది భయపడుతున్నారు వివరాల్లోకి వెళితే... సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్యూ వి ఎస్ ఇ ఆన్లైన్ గ్రూప్ పేరుతో జరిగినట్లు చెబుతున్న పెట్టుబడి వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రూ.50 వేల డిపాజిట్ చేస్తే మూడు నెలల అనంతరం ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తామని కొంతమంది వ్యక్తులు ప్రజలను నమ్మించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు కొందరిని మోటివేట్ చేసి గ్రూపులో సభ్యులుగా



చేర్పించి పెట్టుబడులు పెట్టించినట్లు సమాచారం.అయితే తాము పెట్టిన డబ్బులు తిరిగి అందకపోవడం,యాప్ క్లోజ్ కావడంతో మోసపోయామని భావించిన పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.ఈ ఘటన నేపథ్యంలో ఆన్‌లైన్ పెట్టుబడులు,యాప్ ఆధారిత ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా "తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు", "కొద్ది రోజుల్లో డబ్బు రెట్టింపు", "డిపాజిట్ చేస్తే ఖచ్చితంగా తిరిగి చెల్లింపు" వంటి హామీలను నమ్మి వెంటనే డబ్బులు బదిలీ చేయకూడదు.ఒక యాప్ లేదా ఆన్‌లైన్ గ్రూప్‌లో సభ్యత్వం తీసుకునే ముందు దాని నిర్వహణ సంస్థ,చట్టబద్ధత,రిజిస్ట్రేషన్ వివరాలు,పెట్టుబడి విధానం,డబ్బు ఉపసంహరణ నిబంధనలు వంటి అంశాలను పూర్తిగా పరిశీలించాలి. అపరిచిత వ్యక్తులు ఫోన్,వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా పంపే పెట్టుబడి లింకులు,యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం కూడా ప్రమాదకరంగా మారవచ్చు.ఓటీపీ, యూపీఐ పిన్,ఏటిఎం పిన్,సీవీవీ బ్యాంకు ఖాతా వివరాలు,ఆధార్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోకూడదు. డబ్బు పంపే ముందు గ్రహీత వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలి.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు,సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు,వాట్సాప్ చాట్లు,యాప్ వివరాలు,బ్యాంకు లావాదేవీల సమాచారం, స్క్రీన్‌షాట్లు వంటి ఆధారాలను భద్రపరచుకోవడం దర్యాప్తులో ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతి పెట్టుబడి అవకాశం నిజమైనదే అని భావించ కుండా.."లాభం ఎంత?" అనే ప్రశ్న కంటే ముందుగా "ఇది చట్టబద్ధమైనదేనా?" అనే ప్రశ్న వేసుకోవడం అత్యంత ముఖ్యం. అత్యాశకు గురికాకుండా,పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే ఆర్థిక నిర్ణయం తీసుకోవడం ద్వారా సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడవల్సిన అవసరం ఉంది.

# తుంగతుర్తిలో జోరుగా అక్రమ ఇసుక దందా...!

- **రాత్రివేళల్లోనూ ఇసుక తరలింపు**
- **పట్టించుకోని అధికార యంత్రాంగం**

**తొలి సమయం సూర్యాపేట /తుంగతుర్తి, సెప్టెంబర్ 18**
తుంగతుర్తి మండలంలో అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రానికి సమీపంలోని జాజిరెడ్డిగూడెం భిక్కేరు వాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. "అక్రమ బుకింగ్" పేరుతో ఇసుక తరలింపు కొనసాగుతోందని,రాత్రి వేళల్లోనూ ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు జరుగుతున్న విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో అక్రమ ఇసుక రవాణాదారులు మరింతగా రెచ్చిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వాగుల నుంచి ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలపై ప్రభావంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రివేళల్లో ఇసుక ట్రాక్టర్ల రాకపోకలతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెబుతున్నారు.అక్రమ ఇసుక రవాణాపై అధికారులు సమగ్రంగా దృష్టిసారించి,ఇసుక తరలింపునకు సంబంధించిన అనుమతులు,రవాణా నిబంధనలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు .నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రివేళల్లో జరుగుతున్న ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తుంగతుర్తి మండల ప్రజలు కోరుతున్నారు.

# వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేయాలి

### స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 18:**
హనుమంతులపహాడ్ , సుదిమళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని, హనుమంతులపహాడ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ--2026 కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజ సుకనయ్య, గ్రామ కార్యదర్శి ఎండీ అజహర్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణలో సూచించిన నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా



సేకరించడం, వ్యర్థాలను మూలస్థాయిలోనే సక్రమంగా వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తడి, పొడి తదితర వ్యర్థాలను వేరు చేసి నిర్వహించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని తెలిపారు.

అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి– –పొడి వ్యర్థాలను వేరు చేసి నిర్వహించే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ఇళ్లలో, పాఠశాలల్లో వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి నిర్వహించేలా చైతన్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజ సుకనయ్య, గ్రామ కార్యదర్శి ఎండీ అజహర్, 8వ వార్డు సభ్యుడు కాయం కమలాకర్, ప్రధానోపాధ్యాయుడు ఈ. రమేష్, ఉపాధ్యాయులు రత్న ప్రసాద్, కే. సుజాత, బి. కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## 20 ఏళ్లలో ఇంతటి అందగాడిని చూడలేదట..!

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఖతం అని అనుకున్న ప్రతిసారి లక్కీగా ఆఫర్లు దక్కించుకుంటూ వస్తుంది. గత పదేళ్లుగా టాలీవుడ్‌లో అడపా దడపా సినిమాల్లో కనిపిస్తూ బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా 'ది వాన్' అనే హిందీ సినిమాలో నటించింది. సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ సినిమాలో తమన్నా హీరోయిన్‌గా నటించడం ద్వారా మరోసారి బాలీవుడ్ మీడియాలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తమన్నా బాలీవుడ్‌లో సైతం ఇక మీదట ఆఫర్లు అందుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది.

తమన్నా 'ది వాన్' మూవీ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ... సిద్దార్థ్ మల్హోత్ర మంచి కో స్టార్ అంది. అంతే కాకుండా తన 20 ఏళ్ల సినీ ప్రస్థానంలో సిద్దార్థ్ మల్హోత్ర వంటి దయా హృదయుడిని చూడలేదని, అంతే కాకుండా ఇంతటి అందగాడిని కూడా చూడలేదు అంది. హ్యాండ్సమ్ అనే పదంకు సిద్దార్థ మల్హోత్ర సరిగ్గా సెట్ అవుతాడు అంది. సినిమాలో అతడితో కలిసి ప్రయాణించడం సంతోషాన్ని ఇచ్చిందని తమన్నా చెప్పుకొచ్చింది. ఒక మంచి కోస్టార్, ఒక మంచి వ్యక్తి అని సిద్దార్థ్ గురించి తమన్నా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఒక హీరో గురించి ఈ స్థాయిలో ఒక హీరోయిన్ మాట్లాడటం చాలా అరుదుగా చూస్తూ ఉంటామని, మనసుకు నచ్చిన వారి గురించి మాత్రమే ఇలా మాట్లాడుతారని, మనసులో ఉన్న వారి గురించి మాత్రమే ఇలా మాట్లాడగలరు అని పలువురు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.



## ఆ విషయంలో రష్మిక తర్వాతే ఎవరైనా!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న గత ఏడాది ఏకంగా అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందు 'ఛావా' ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఛా సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు, ఆ సినిమాలో రష్మిక పోషించిన యేసు బాయి పాత్రకు మంచి పేరు సొంతం చేసుకుంది. ఇంకా గత ఏడాదిలోనే వచ్చిన థామా, గర్ల్ ఫ్రెండ్ సినిమాలతోనూ రష్మిక మందన్న నటిగా మం దక్కించుకుంది. గత ఏడాది నటిగా సంతృప్తిని ఇచ్చే పాత్రలతో పాటు, కమర్షియల్‌గా సూపర్ హిట్ అయిన సినిమాల చేయడం ద్వారా రష్మిక మందన్నకు గత ఏడాది గుర్తుండి పోతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఏడాది రష్మి జోరు గత ఏడాది స్థాయిలో లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రష్మిక నటించి కాక్‌టెయిల్ 2 మాత్రమే విడుదలైంది. ఈ ఏడాది చివర్లో రష్మిక మందన్న సినిమాల సందడి ఉండబోతుంది. వచ్చే నెల విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'రణబాలి' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. రాహుల్ సంకృత్యా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కలిసి నటించి మొదటి సినిమా ఇదే కావడంతో ఆసక్తి మరింతగా పెరిగింది. రణబాలిలో రష్మిక లుక్‌కి మంచి మార్కులు పడ్డాయి. ఇ రష్మిక నటించిన లేడీ ఓరియంటెడ్ మూవీ 'మైసా' సైతం ఇదే ఏడాదిలో విడుదల కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి మైసాను ఇప్పటికే విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల ఆలస్యం అయింది ఈ ఏడాది చివరి వరకు అయినా మైసాను విడుదల చేయాలనే పట్టుదలతో ఉన్నారు. రణబాలి, మైసా సినిమాలతో ఏడాది రాబోతున్న రష్మిక మందన్న మరో వైపు అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' సినిమాలోనూ కీలక పాత్ర కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇన్ని సినిమాలు ఉండగానే తాజాగా రష్మిక లెజెండ్రీ సింగర్ ఎంఎస్ సుబ్బల జీవిత చరిత్ర ఆధారంగా రూపొందబోతున్న 'ఎం ఎస్' సినిమాకు సైన్ చేసింది. ఇటీవల కమల్ హాసన్ చేతుల మీదు ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. ఎంఎస్ సుబ్బలక్ష్మి వంటి లెజెండ్రీ సింగర్ బయోపిక్‌లో నటించే అవకాశ దక్కించుకోవడం అనేది కచ్చితంగా గొప్ప విషయం. రష్మికకు దక్కిన ఈ ఆఫర్‌ను అదృష్టంగా ఆమె అభిమాను మాట్లాడుకుంటున్నారు. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా, సౌత్‌లోనూ చాలా మంది సీనియర్, జూనియర్ స్టా హీరోయిన్స్ ఉండగా రష్మికకి ఈ ఛాన్స్ దక్కడం అంటే మామూలు విషయం కాదు.

## 'ప్యారడైజ్'తో నాని మార్కెట్.. ఒక్కసారిగా ఇంత పెరిగిందా?

నాని ది ప్యారడైజ్ విడుదలకు ఇంకా వారం ఉండగానే బిజినెస్ లెక్కలు హాట్ టాపిక్ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే రూ.100 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ జరిగిందనే టాక్ వస్తోంది. అయితే ఏరియా వారీగా బయటకు వచ్చిన మరో ట్రేడ్ లెక్కలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.75.7 కోట్లుగా ఉంది. తెలుగు వెర్షన్ వరల్డ్‌వైడ్ హక్కులు మాత్రం రూ.103.7 కోట్ల వరకు వెళ్లినట్లు చెబుతున్నారు. ఏ లెక్క తీసుకున్నా నాని కెరీర్‌లో ఇది పెద్ద జంప్. సరిపోదా శనివారం.. తెలుగు రాష్ట్రాల బిజినెస్ దాదాపు రూ.30 కోట్ల దగ్గరే ఉంది. అక్కడి నుంచి ప్యారడైజ్ రూ.75 కోట్లకు పైగా వెళ్లడం అంటే రెండేళ్లలోనే మార్కెట్ రెండింతలకు మించి పెరిగింది. దసరా, హాయ్ నాన్న, హిట్ 3 సినిమాలు మంచి బూస్ట్ ఇచ్చాయి.



రి'దసరా' తర్వాత శ్రీకాంత్ ఓదెలతో నాని చేస్తున్న రెండో సినిమా కావడం కూడా 'ప్యారడైజ్' బిజినెస్‌కు కలిసొచ్చింది. 'దసరా' నాని కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు అదే కాంబినేషన్ మరింత పెద్ద బడ్జెట్‌తో 'ప్యారడైజ్' చేసింది. దానికి అనిరుధ్ సంగీతం, పాన్ ఇండియా రిలీజ్ కూడా తోడయ్యాయి. నైజాం హక్కులే రూ.35 కోట్ల వరకు వెళ్లినట్లు ట్రేడ్ వర్గాల్లో లెక్కలు వినిపిస్తున్నాయి. అయితే ఒక్క 'ప్యారడైజ్'తోనే నాని టైర్ 1లోకి వచ్చేశాడని చెప్పేయడం కాస్త తొందరే. పెద్ద హీరోల సినిమాలకు ఈ స్థాయి బిజినెస్ ఒక్క సినిమాతో ఆగదు. తర్వాతి సినిమాలకు కూడా అదే రేంజ్‌లో రేట్లు రావాలి. ఓపెనింగ్స్ కూడా ఆ స్థాయిలో ఉండాలి. నాని తర్వాతి సినిమాకు కూడా బయ్యర్లు ఇదే రేంజ్‌లో వెళ్లితేనే ఈ మార్కెట్ నిలబడినట్లు అవుతుంది. తెలుగు వెర్షన్ వరల్డ్‌వైడ్ బిజినెస్ రూ.100 కోట్లకు పైగా ఉంటే 'ప్యారడైజ్'కు కూడా పెద్ద టార్గెట్ ఉన్నట్టే. నాని గత సినిమాలతో పోలిస్తే ఈసారి ఎక్కువ షేర్ రావాల్సి ఉంటుంది. ఓవర్సీస్ హక్కులు కూడా రూ.18 కోట్ల వరకు వెళ్లినట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మొదటి రోజు నుంచే ఈ బిజినెస్‌కు తగ్గ ఓపెనింగ్స్ వస్తే నాని మార్కెట్ గురించి తర్వాతి లెక్కలు ఇంకా పెరగొచ్చు. సెప్టెంబర్ 24న సినిమా విడుదల కానుంది. ట్రైలర్ లేకుండానే థియేటర్లలోకి వెళ్లాలని టీమ్ నిర్ణయించడం మరో హైలెట్ ట్విస్ట్.మీ. సెప్టెంబర్ 23 రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆ షోల నుంచే టాక్ బలంగా వస్తే నాని కొత్త బిజినెస్ రేంజ్‌కు బాక్సాఫీస్ దగ్గర మొదటి ఛాలెంజ్ అక్కడే మొదలవుతుంది. మరి ది ప్యారడైజ్ ఆడియన్స్ అంచనాలను ఎంతవరకు అందుకుంటుందో చూడాలి.



## చీరకట్టులో అనసూయ గ్లామర్ టచ్!

బుల్లితెరపై యాంకర్‌గా రచ్చ చేసి, వెండితెరపై నటిగా తనదైన ముద్ర వేసిన అందాల భామ అనసూయ భరద్వాజ్ తాజాగా పోస్ట్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇంటర్నెట్‌లో షేక్ చేస్తున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లోనూ తనదైన గ్లామర్ టచ్ ఇస్తూ, కర్లీ హెయిర్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెండింగ్‌లో ఉండే ఈ గ్లామరస్ యాంకర్, లేటెస్ట్‌గా పంచుకున్న ఈ స్టైలిష్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు మీకోసం.. తాజా ఫోటోషూట్ కోసం అనసూయ ఆలివ్ గ్రీన్ కలర్ జార్జెట్ చీరను ఎంచుకుంది. క్లాసిక్ వైట్ బ్లాక్-ప్రింటెడ్ స్ట్రిప్స్ పాటర్న్‌తో ఉన్న ఈ చీరకు మ్యాచింగ్‌గా ఆలివ్ గ్రీన్ స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి ఎంతో అందంగా మెరిసిపోయింది. ఇక దీనికి తోడు ఓపెన్ అండ్ ఓవీ కర్లీ హెయిర్‌స్టైల్ జతచేసి ఇచ్చిన పోజులు ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణను తెచ్చిపెట్టాయి. సోషల్ మీడియాలో ఈ పిక్స్ షేర్ చేసిన క్షణాల్లోనే విపరీతంగా వైరల్ అయ్యాయి. అనసూయ అందాన్ని చూసి ఫిదా అయిన అభిమానులు "బ్యూటిఫుల్", "క్యూట్", "నైస్", "ఈ లుక్‌లో నువ్వు నిజంగా మైమరపిస్తున్నావ్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక నిత్యం ఫిట్‌నెస్, వర్కౌట్ వీడియోలతో పాటు ఇలాంటి గ్లామరస్ ఫోటోషూట్లతో అనసూయ నెటిజన్లను అలరిస్తోంది.